# న్యూస్ ఇండియా

తెలుగు జాతీయ దినపత్రిక

www.newsindiatelugu.com

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 సంచిక : 232 | 11-5-2024 శనివారం | పేజీలు : 6 వెల : రూ. 3

Published form Vijayawada, Amalapuram, Visakhapatnam, Kurnool,Anantapur I, Prakasam I, Amaravathi I,Nellore I,Krishna I,Tirupathi


## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి



- అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలని గతనెల 29న సుప్రీం కోర్టు ఆదేశం
- అయినా ఇష్టారాజ్యంగా తవ్వకాలు కొనసాగించారని ఆధారాలతో కోర్టుకు వెళ్లిన ఎన్జీవో నేత
- అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయడంతో పాటు క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు చేపట్టాలని సుప్రీం కోర్టు ఆదేశం

వివరాలు 2లో..

## బీజేపీ.. క్యాన్సర్!

### ఆ పార్టీతో తెలంగాణకు ప్రమాదం



వేళ్లూనుకుంటే శాంతిని మర్చిపోవాల్సిందే

దానికి అధికారమిస్తే మధ్యయుగాల పాలనే

ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకూడదు

రాష్ట్రాన్ని బీజేపీకి అప్పగించేందుకు బీఆర్ఎస్ కుట్ర

ఆరు సీట్లలో ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోబోతోంది

అక్కడ బీజేపీకి లాభం జరగబోతోంది

కేసీఆర్ మర్యాదగా మాట్లాడతానంటే నేనూ సిద్ధం

అవినీతిపరులను పక్కనబెట్టుకుని మోదీ ప్రవచనాలు

'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

బీజేపీకి ఓటేస్తే రాష్ట్రం నాశనం

వివరాలు 2లో..



# జగన్‌కు ఓటేస్తే ఉరితాడే!

## నాయకుడి మాట కోసం...

## మాచర్లలో సభ మొబైల్‌లో బాబు ప్రసంగం

- మీ బిడ్డనంటూ మీ భూమి కొట్టేస్తాడు: చంద్రబాబు
- ఆయన మళ్లీ వస్తే.. మీ ఆస్తి మీది కాదు!.. భూరికార్డులు ప్రైవేటు ఏజెంటు వద్ద పెడతారట
- టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌ను ఆయనే నామినేట్ చేస్తాడట.. కోర్టుకు వెళ్లకూడదట..!
- జగన్ ప్రైవేటుగా పెట్టుకున్న వ్యక్తికి ప్రజల ఆస్తులపై పెత్తనమేంటి?
- మన భూమి మన బిడ్డలకు దక్కాలంటే ఈ దొంగ బిడ్డను ఇంటికి తరలించాలి
- నేటి సాయంత్రం 4 గంటలకు ఆ చట్టం ప్రతులను చించి చెత్తబుట్టలో పారేయండి
- నా రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ రద్దుపైనే.. రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాలు ఇస్తా
- ప్రజాసంక్షేమం కోసం పనిచేసే బాధ్యత నాది, పవన్‌ది: బాబు

**న్యూస్ ఇండియా తెలుగు:** మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే మీ భూమి మీది కాదని టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్ర ప్రజలను హెచ్చరించారు. జగన్‌కు ఇంకోసారి ఓటేస్తే ఉరి తాడేనన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. మండుటెండలో ఉండిలో, భారీవర్షంలోనూ గన్నవరంలో, ఒంగోలు నుంచి మాచర్ల ప్రజలతో వర్చువల్‌గా, ఒంగోలులో రోడ్‌షో నిర్వహించి భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. గత ఎన్నికల ముందు జగన్ ముద్దులుపెట్టి ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నారని.. ప్రజల భూములు, ఆస్తుల కబ్జాకు ఏకంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టమే తెచ్చారని విరుచుకుపడ్డారు. 'భూమి మీదా, జగన్‌దా? మీ భూమిపై ఆయన ఫొటో ఏంటి..? మీ భూమిని మీకు ఎవరిచ్చారు? ఈ జగన్ ఇచ్చాడా.. వాళ్ల తాత ఇచ్చాడా.. నాన్న ఇచ్చాడా? జగన్ ఇచ్చే భూమి పత్రాలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను చించిచెత్తబుట్టలో వేయాలి. ఆయన మళ్లీ వస్తే మీ ఆస్తులు కొట్టేస్తాడు. ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌ను ఆయనే నామినేట్ చేస్తాడట.. రిజిస్ట్రేషన్ చేయాలంటే ఆయన చెప్పిందే ఫైనల్ అట.. కోర్టుకు కూడా వెళ్లకూడదట.. జగన్ ప్రైవేటుగా పెట్టుకున్న వ్యక్తికి ప్రజల ఆస్తులపై పెత్తనమేంటి? వీటికి జగన్ సమాధానం చెప్పాలి. ప్రస్తుతం భూమికి సంబంధించి 10వన్, అడంగళ్ రికార్డులు ఉన్నా కొన్ని చోట్ల వైసీపీ నాయకులు భూమిని కాజేశారు. కొత్తచట్టంలో ఎంఆర్‌వో ఉండడు, ఆర్డీవో ఉండడట!! అందుకే హామీ ఇస్తున్నా. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపైనే. పట్టాదార్ పాస్‌పుస్తకంపై రాజముద్ర వేసి భూమిపై మీకు సర్వహక్కులు కల్పిస్తా. మంచి భవిష్యత్ కోసం ల్యాండ్ టైటిలింగ్ చట్టం కాపీలను చించి చెత్తబుట్టలో పారేద్దాం. సమయం లేదు మిత్రమా.. ఈ చట్టాన్ని మేం ఆమోదించబోమంటూ శనివారం సాయంత్రం 4 గంటలకు దాని ప్రతులను చించి చెత్తబుట్టలో పారేయండి' అని పిలుపిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో దొంగలు పడి భూములను కబ్జా చేశారు.. రికార్డులు మార్చేశారని తెలిపారు. వైసీపీని గెలిపించేందుకు కృషి చేస్తే మీ ఆస్తులూ ఉండవని వైసీపీ నాయకులను హెచ్చరించారు. ల్యాండ్ టైటిలింగ్‌పై మాట్లాడడానికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాతావరణం అనుకూలించలేదు. హెలికాప్టర్ ఎగరలేదు! వస్తానన్న నాయకుడు రాలేకపోయారు. అయినా సరే... అభిమాన జన సందోహం కట్టుకదల్లేదు! ఆయన మాట కోసం ఎదురు చూశారు! ఇది... పల్నాడు జిల్లా మాచర్లలో జరిగిన ఘటన! శుక్రవారం సాయంత్రం మాచర్ల సభలో చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. 60వేల మందికిపైగా జనం గుమికూడారు. కానీ... వర్షం కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో

వివరాలు 2లో..


## ప్రభాకర్‌రావుపై అరెస్టు వారెంట్..



- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉత్తర్వులు జారీ చేసిన నాంపల్లి కోర్టు
- విదేశాల్లో తలదాచుకున్న ప్రభాకర్‌రావు
- ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీకి అధికారుల యత్నం
- ప్రణీత్‌రావు, టీంపై మరిన్ని కేసులు

**న్యూస్ ఇండియా తెలుగు:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్, ఎస్ఐబీ ప్రధాన కార్యాలయంలో హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అరెస్టకు వారెంట్ జారీ

వివరాలు 2లో..



## గులాబీసంద్రం

### ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్‌షో

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- కిక్కిరిసిన ప్రధాన రహదారులు
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని గెలిపించాలని ప్రచారం
- లక్ష మెజారిటీ పక్కా.. అంటూ నినదించిన కేసీఆర్
- కేసీఆర్ రాకతో కార్యకర్తల్లో జోష్
- నా మెజారిటీ రిపీట్ కావాలి : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

వివరాలు 2లో..

## కుప్పం, మంగళగిరికి జగన్ 300 కోట్ల చొప్పున పంపారు!

- మంగళగిరి నియోజకవర్గంలో లోకేశ్ ఎన్నికల ప్రచారం
- ఆత్మకూరులో రచ్చబండ కార్యక్రమం
- ఓటుకు పదివేలు ఇస్తారన్న సమాచారం ఉందని లోకేశ్ వెల్లడి
- డబ్బు ఇస్తే తీసుకుని, ఓటు మాత్రం తనకే వేయాలని విజ్ఞప్తి



వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి.... చంద్రబాబు మనిషి



- కడపలో వైసీపీ ఎన్నికల ప్రచార సభ
- చంద్రబాబు కోసం ఏపీలో కాంగ్రెస్ రంగప్రవేశం చేసిందన్న జగన్
- కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్డీయేకి ఓటేసినట్టేనని వెల్లడి

వివరాలు 2లో..

**న్యూస్ ఇండియా తెలుగు:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు మనిషి... అంటూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడపలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద నిర్వహించిన




# బీజేపీ.. క్యాన్సర్!

## ఆ పార్టీతో తెలంగాణకు ప్రమాదం

బీజేపీ ఒక రకమైన క్యాన్సర్‌లాంటిదని, ఆ పార్టీ తెలంగాణ సమాజానికి ప్రమాదకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ వేలూనుకుంటే శాంతిని, భద్రతను మర్చిపోవాల్సిందేనన్నారు. బీజేపీ అడుగు పెడితే సమాజం నిట్టనిలువునా చీలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా, రాష్ట్రానికి పెట్టుబడులు, ఆదాయమూ రావని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ రావడం మంచిది కాదని, ఆ పార్టీ ఒక్క సీటు కూడా గెలవకూడదని ఆకాంక్షించారు. కేంద్రంలో బీజేపీకి మళ్లీ అధికారమిస్తే మధ్య యుగాల పాలనే సాగుతుందని, అప్పటి చక్రవర్తులు 'రాజ్యమంటే నేను... నేనంటే రాజ్యమ'న్నట్లుగా ఉంటుందని ధ్వజమెత్తారు. దేశం భిన్న ప్రాంతాలు, చిన్న చిన్న సంస్థానాలుగా విడిపోతుందని హెచ్చరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కార్యవర్గం తాజ్ కృష్ణా హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సవివరంగా సమాధానమిచ్చారు. ఆ వివరాలు..

**బీఆర్ఎస్ ఎన్నికలను వదిలేసింది**

బీఆర్ఎస్ ఎన్నికలను వదిలేసిందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఆరు సీట్లలో డిపాజిట్లు కోల్పోతోందని అభిప్రాయపడ్డారు. తద్వారా, తెలిసో తెలియకో బీజేపీకి లాభం చేస్తోందని వివరించారు. అధికారం పోవడం, కుమార్తె జైలుకు వెళ్లడంతో కేసీఆర్ తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నారని, దాంతో, రోజుకో రకంగా.. రకరకాలుగా మాట్లాడుతున్నారని తప్పుబడుతూనే ఆయనపై సానుభూతి వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల తన పాలనలో వందేళ్లకు సంబంధించిన ఆర్థిక విధ్వంసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వాడే భాషనే తానూ వాడుతున్నానని, ఆటలో ఇద్దరికీ ఒకే నిబంధనలుండాలని, ఆయన కాలుతో ఆడితే నేను చేత్తో ఆడలేను కదా.? అని ప్రశ్నించారు. మర్యాదగా మాట్లాడతానని ఆయన కాగితంపై సంతకం పెడితే.. తాను కూడా సిద్ధమని స్పష్టం చేశారు.

**బీజేపీకి అధికారమిచ్చే కుట్ర**

త్యాగాల పునాదులపై పార్టీని విస్తరించుకోవడమే కాకుండా పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించి.. రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన కేసీఆర్ కుటుంబం నిస్సహాయంగా, వ్యూహాత్మకంగా, తమ రాజకీయ అవసరాల కోసం రాజకీయ బేరసారాల్లో భాగంగా తెలంగాణ సమాజాన్ని నిట్టనిలువునా చీల్చాలనుకుంటున్న బీజేపీకి అధికారాన్ని అప్పగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రాన్ని బీజేపీకి అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ కుట్రల నేపథ్యంలోనే రాష్ట్రంలో బీజేపీని నిలువరించాలన్న ఆలోచనతోనే కాంగ్రెస్ బరిలో నిలిచిందని చెప్పారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తుందని అన్నారు.

**హైదరాబాద్‌కు పెట్టుబడులు అందుకే..**

ఎన్నికల్లో గెలవడానికి మతాలు, భాషల మధ్య విద్వేషాలను సృష్టించడం, వ్యక్తుల మధ్య విషాన్ని చిమ్మడం బీజేపీ విధానమని, ఇది తెలంగాణ సమాజానికి మంచిది కాదని సీఎం రేవంత్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సహా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరగడం లేదని, అక్కడికి పెట్టుబడులు రావడం లేదని, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, ఇందుకు బీజేపీ పాలన విధానమే కారణమని చెప్పారు. "అదే హైదరాబాద్‌లో 1994 నుంచి 2004 వరకు టీడీపీ హయాంను తీసుకున్నా, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్.. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. సిద్ధాంతాలపరంగా వైరుధ్యం ఉండొచ్చు. పరిపాలనలో భిన్న అభిప్రాయాలుండొచ్చు. కానీ, ప్రాంతంలో చిచ్చు పెట్టే ఆలోచన చేయకుండా.. మతాలను విభజించకుండా.. వ్యక్తుల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టకుండా పాలన సాగించాం. అందుకే ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రంగా మారింది" అని వివరించారు.

**మోదీ.. విద్వేష ప్రధాని**

పదేళ్లు ప్రధానిగా చేసి.. మూడోసారి పీఠం ఎక్కాలని అనుకుంటున్న మోదీ ప్రజల్లో శాశ్వతంగా విద్వేషాన్ని నింపి, దేశ మనుగడకే ప్రమాదం తెస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశం భిన్న ప్రాంతాలుగా, చిన్న చిన్న సంస్థానాలుగా విడిపోవడానికి ఇది దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాకిస్థాన్‌కు సుపారీ ఇచ్చి, తనను హత్య చేయడానికి కుట్ర పన్నారని 2019 ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ ఆరోపించారని, ఎన్నికైన తర్వాత ఎందుకు విచారణ చేయించలేదని నిలదీశారు. కాంగ్రెసకు అధికారం ఇస్తే.. ఆస్తులతోపాటు పుస్తెలను కూడా లాక్కుని ముస్లిములకు పంచి పెడతారని మోదీ ఆరోపిస్తున్నారని, భావోద్రేకాలను రెచ్చగొట్టడం.. ఇతరుల మీద బురద జల్లడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందడమే ఎన్నికల్లో మోదీ వ్యూహమని వివరించారు. అందుకు దేశం ఏమైనా పర్వా లేదన్నది ఆయన విధానమన్నారు. వ్యక్తుల చేతుల్లో వ్యవస్థలన్నీ బందీలై బానిసల్లా పని చేయాలని భావిస్తున్నారని, అందుకే, రిజర్వేషన్ల రద్దు వంటి అంశాలను తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

# గులాబీసంద్రం

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్దిపేట పట్టణానికి రావడంతో పట్టణమంతా గులాబీసంద్రంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేటలో మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి తరపున గులాబీ బాస్ ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. రాత్రి పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్దకు చేరుకున్న కేసీఆర్ ఈద్గా చౌరస్తా, కాంచీట్ చౌరస్తా, విక్టరీ చౌరస్తా, గోల్డెన్ బేకరీ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహించారు. మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్ల మధ్య భారీ రోడ్ షో, ర్యాలీని నిర్వహించారు. కేసీఆర్ ప్రజలకు, అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చాలా నెలల తరువాత కేసీఆర్ సిద్దిపేటకు రావడంతో ప్రజలు జననీరాజనం పలికారు. ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ బస్సు పైకి రాగానే కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ జై కేసీఆర్... అంటూ నినాదాలు చేశారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని గెలిపించాలని కోరు తూ లక్ష మెజార్టీ పక్కా అంటూ కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నింపారు.

**నేను సీఎం అయ్యాకే సిద్దిపేట జిల్లా**

సిద్దిపేటను జిల్లా చేయాలని నలభై ఏళ్ల కిందట ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీరామారావుకు ఇదే చౌరస్తాలో దరఖాస్తు ఇచ్చానని కేసీఆర్ గుర్తుచేశారు. సిద్దిపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక, తాను ముఖ్యమంత్రి అయ్యాకనే సిద్దిపేట జిల్లా సాకారమైందన్నారు. పార్టీని స్థాపించిన తర్వాత ఇక్కడి నుంచి వెళ్లేప్పుడు మీరంతా గుండెల నిండా ధైర్యమిచ్చి పంపించారని ఉద్వేగానికి లోనయ్యారు. సిద్దిపేట మట్టిబిడ్డగా రుణం తీర్చుకోవడానికి జిల్లా ఏర్పాటు చేశానని, రైలు సౌకర్యంతోపాటు గోదావరి జలాలు సాకారం చేసుకున్నామని వివరించారు. ఇప్పుడేమో సిద్దిపేట జిల్లాను రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రయత్నాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రజలు పట్టుబట్టి జతకడితే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. బీఆర్ఎస్ హయాంలో గోదావరి జలాలు పారించగా.. నేడు రంగనాయకసాగర్‌ను ఎండబెట్టారని ధ్వజమెత్తారు. కోడి తన పిల్లలను కాపాడుకున్నట్లు పేదలను కడుపులో పెట్టుకొని ఆనాడు కాపాడుకున్నామని కేసీఆర్ ఉద్ఘాటించారు.

**వెంకట్రామారెడ్డికి ఓటేసి దీవించాలి : హరీశ్‌రావు**

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డికి గతంలో తనకు ఇచ్చిన మెజారిటీ సిద్దిపేట నుంచి రిపీట్ కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మట్టిబిడ్డ, తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆర్‌కు సిద్దిపేట తరపున ఘనస్వాగతం పలికారు. కార్నర్ మీటింగ్‌కు అశేష జనవాహినిలాగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మీరు ఆశీర్వదించి పంపిస్తే తెలంగాణ తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గోదావరి నీరు, జిల్లా, రైలును తెచ్చి సిద్దిపేట తలరాతను మార్చిన కేసీఆర్‌కు ?ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్‌ను, తనను ఆశీర్వదించినట్లే పార్లమెంట్ ఎన్నికల్లో మీరందరూ వెంకట్రామారెడ్డికి ఓటు వేసి దీవించాలని కోరారు. ఇక్కడికి వచ్చిన మీరు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, నాయకులు రాజనర్సు, ఫారూఖ్ హుస్సేన్, రాధాకిషన్‌శర్మ, రసమయి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తుల రక్షణ కోసం కూటమికే ఓటేయండి

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పీఠం కూటమిదేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ ఆస్తులు రక్షించుకోవాలంటే ప్రజలంతా కూటమికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. లేదంటే జగన్ మళ్లీ వచ్చి మీ ఆస్తులు లాగేసుకుంటారని హెచ్చరించారు. ఎన్నికలకు ముందే జగన్ ఓటమితో భయపడిపోతున్నారని, అందుకే వైసీపీ ఓటుకు రూ.5వేల వరకూ పంచుతోందని అన్నారు. ఆ డబ్బులు తీసుకుని.. ఓటు మాత్రం కూటమి అభ్యర్థులకే వేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కల్యాణ్ శుక్రవారం పిఠాపురం నియోకవర్గవ్యాప్తంగా రోడ్ షో నిర్వహించారు. అనంతరం పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పవన్ ఇంకా ఏమన్నారంటే..

**జాగ్రత్తగా ఆలోచించి ఓటేయండి**

ఎన్నికలకు ఇంకా రెండు రోజులే ఉంది. ఓటేసే ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఆలోచించండి. జగన్ ప్రభుత్వం తెచ్చిన భూహక్కు చట్టం భూ కబ్జా చట్టంగా మారింది. జగన్ మళ్లీ వస్తే ప్రజల ఆస్తులు గాల్లో దీపాలే. విశాఖలో ప్రభుత్వ భూములు తాకట్టుపెట్టి రూ.25వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ భవిష్యత్తులో ప్రజల ఆస్తులు లాగేసుకుంటాడు. పాస్‌బుక్‌పైనా, సర్వే రాళ్లపైనా అతడి బొమ్మ వేయించుకున్న జగన్ మీ ఆస్తులు కాపాడతాడనే నమ్మకం ఏంటి? జగన్‌లా నేను అబద్ధాలు చెప్పను. మేనిఫెస్టోలో ఏం చెప్పామో.. అది అమలయ్యేలా చూసే బాధ్యత నాది. 20 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారని జగన్ అడుగుతున్నారు. దొంగ మద్యంతో ఆయన వేలకోట్ల దోపిడీ చేసి డబ్బులు సంపాదించినప్పుడు ప్రజల కోసం మేం కొత్త ఆలోచనలతో ఖజానా నింపలేమా..? యువతకు ఉద్యోగాలు ఇచ్చి చూపిస్తాం. రాష్ట్రం దశ, దిశను మార్చే ఎన్నిక పిఠాపురం నుంచే జరగబోతోంది. ఇది మామూలు ఎన్నిక కాదు. దేశంలో ఏపీ బలమైన రాష్ట్రంగా తయారవడానికి పిఠాపురం నుంచే బీజం పడబోతోంది. ఈ ఎన్నికల్లో వైసీపీ భారీగా డబ్బులు పంచుతోంది. ఇదంతా ప్రజల సొమ్మే. ఓటుకు లక్ష ఇచ్చినా తీసుకోండి. కానీ ఓటు మాత్రం కూటమికే వేయండి.

**నా భార్య భయపడింది..**

మా నాన్న నాకు ఆస్తిపాస్తులివ్వలేదు. ధర్మంగా బతకాలని మాత్రమే చెప్పారు. కష్టం చేయకపోతే బాదేస్తానన్నారు. అందుకే నేను ధర్మం కోసం పనిచేస్తున్నా. ఈ క్రమంలో వైసీపీ వాళ్లు నా భార్యను తిట్టారు. ఆమె ఈ దేశానికి చెందినది కాదు. ఈ రాజకీయాలు తెలియవు. తనను ఎందుకు తిడుతున్నారని నన్ను అడిగింది. భయపడింది. అప్పుడు నా భార్యను క్షమించమని అడిగాను. ఎన్నికల రోజు పిఠాపురం వస్తే రాజకీయాల్లో ఎందుకు నిలబడ్డానో నీకే తెలుస్తుందని చెప్పాను. నా కోసం ప్రచారం కోసం వచ్చిన సాయిధరమ్ తేజ్‌పై గాజుసీసాతో దాడి చేశారు. పవన్ ప్రతిఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటాడు. నన్ను తిట్టినా భరిస్తా.. నా ప్రాణాన్ని బలిదానంగానైనా ఇస్తా. వైసీపీ గూండాలకు ఒకటే హెచ్చరిస్తున్నా. పవన్ సంగతి మీకు తెలియదు.

# జగన్‌కు ఓటేస్తే ఉరితాడే!

చంద్రబాబు హెలికాప్టర్‌లో అక్కడికి రాలేకపోయారు. అయినా సరే... పెద్దసంఖ్యలో జనం అక్కడి నుంచి కట్టకదలకుండా నిలిచారు. దీంతో... ఒంగోలులో ఉన్న చంద్రబాబు అక్కడి నుంచే టీడీపీ ఎంపీ అభ్యర్థి కృష్ణ దేవరాయలు మొబైల్ ఫోన్‌కు వీడియో కాల్ చేసి లైవ్ ద్వారా మాచర్ల సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎవరని ప్రశ్నించారు. ఇంకా ఏమన్నారంటే.. జగన్ నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బాధ్యత నేను, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీసుకుని ఎలాంటి భేషజాలు లేకుండా పనిచేస్తాం. మేమొచ్చాక గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తాం. దేశంలో నాలుగు కోట్ల ఇళ్లు నిర్మిస్తామని మోదీ హామీ ఇచ్చారు. అందులో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. వృద్ధులకు ఏప్రిల్ నుంచే రూ.4 వేలు పింఛన్ ఇంటికే ఇస్తాం. జూలైలో మొత్తం ఏడు వేలు ఇస్తాం. బీసీ డిక్లరేషన్‌లో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఓటుకు వైసీపీ 5 వేలు నుంచి 10 వేలు ఇస్తుంది. కానీ ఆ పార్టీకి ఓటు వేయొద్దు. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారు. రాష్ట్రాన్ని పురోభివృద్ధి బాటలో నడపాలనే లక్ష్యంతోనే 3 పార్టీలం కలిసి వచ్చాం.

**పిల్ల సైకోను ఓడించండి**

గన్నవరంలో పిల్ల సైకో (ఎమ్మెల్యే వల్లభనేని వంశీ) ఉన్నాడు. మాతో పెట్టుకుంటే తోక కత్తిరిస్తా. ఆయన్ను ఈసారి చిత్తు చిత్తుగా ఓడించాలి. శాశ్వతంగా భూస్థాపితం చేయాలి. గన్నవరం టీడీపీ కార్యాలయాలన్ని తగులబెట్టిన ఈ పిల్ల సైకోపై టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వీరోచిత పోరాటం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనకు సముచిత స్థానం కల్పిస్తా. అత్యధిక మెజారిటీతో ఆయన్ను, మచిలీపట్నం పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని గెలిపించాలి. శ్రమజీవి తాగే మద్యం రూ.60 నుంచి రూ.200కు పెంచేశాడు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఉరివేయాలి.. ఫ్యాన్ తిరగకూడదు. లేకపోతే మీ మెడకు ఉరితాడు వేస్తారు. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. రాష్ట్రానికి పరిశ్రమలు రప్పిస్తాం.

**పవన్ త్యాగం మరువలేం..**

రాష్ట్రం కోసం పోరాడుతున్న నాయకుడు పవన్ కల్యాణ్ త్యాగం మరిచిపోలేనిది. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే ధ్యేయంతో.. పొత్తుతో గెలవాలని ప్రతిపాదించి అందరినీ ఒప్పించారు. రాష్ట్రాన్ని కాపాడాలనే లక్ష్యంతో బీజేపీ ముందుకొచ్చింది. సైకిల్ గుర్తుపై ఓటేసి.. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి. మేం జట్టు కట్టింది ప్రజల కోసం. మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించిందే తెలుగుదేశం. దేశంలోని మత పెద్దలంతా టీడీపీ మద్దతివ్వడం సంతోషకరం. ఈ ఎన్నికల్లో జగన్ సాగిస్తున్న అరాచక పాలనకు ప్రజానీకం ముగింపు పలకాలి.

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి

ఆంధ్రప్రదేశ్ లో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే ఆపివేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి తనిఖీలు చేపట్టాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలను తక్షణం నిలిపివేయాలని, అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలు ఉపయోగించవద్దని ఏప్రిల్ 29న సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ తర్వాత కూడా అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు చేపట్టారని, దీనికి సంబంధించి ఇసుక రవాణ చేస్తున్న వాహనాలతో పాటు ఫొటోలు, తేదీ, సమయంతో కూడిన ఆధారాలను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు నాగేంద్ర కుమార్ సుప్రీం కోర్టు ముందు ఉంచారు. దీంతో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడంతో పాటు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ తవ్వకాలు నిలిపివేశారా లేదా అన్నది తనిఖీ చేయాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. విచారణ సందర్భంగా అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్నాయని క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా వ్యాఖ్యానించారు.

# రాహుల్ గాంధీకి అదానీ, అంబానీ డబ్బులిస్తే మీరేం చేస్తున్నారు?

రాహుల్ గాంధీకి అదానీ, అంబానీలు డబ్బులు ఇచ్చారని ప్రధాని మోదీ విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే సీబీఐ, ఈడీ, ఐటీ ఏం చేస్తున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని చూసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తమకు అసలు పోటీనే కాదని కొంతమంది పదేపదే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. నల్లధనం వెలికితీస్తానని ప్రగల్భాలు పలికి దానిని నెరవేర్చలేదన్నారు. నల్లధనం ప్రయోజనాలను తన మిత్రులకే అందించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొన్నింటిని అమలు చేయలేకపోయినట్లు చెప్పారు. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకొని ఓట్లు అడగడం లేదని, తమ పార్టీపై నిందలు మోపడం ద్వారా ఓట్లు అడుగుతోందని విమర్శించారు. అధిక విడతల్లో ఎన్నికల నిర్వహణ వల్ల ఎవరికీ ఉపయోగం లేదని విమర్శించారు. అయితే ఎన్నికల కమిషన్ విధానాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందే అన్నారు.

# కుప్పం, మంగళగిరికి జగన్ 300 కోట్ల చొప్పున పంపారు!

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరులో ఇవాళ కూడా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇసుక, మద్యం, గంజాయి ద్వారా అడ్డగోలుగా దోచుకున్న జగన్... కుప్పం, మంగళగిరి నియోజకవర్గాలకు 300 కోట్ల చొప్పున దోపిడీ సొమ్ము పంపించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారని సమాచారం ఉందని తెలిపారు. "గత ఐదేళ్లుగా ఒక్కో ఓటరు వద్ద నుంచి లక్ష రూపాయలు దోచుకున్న జగన్... ఇప్పుడు ఖర్చు చేస్తున్నది పదోవంతే, ఆ డబ్బు మీదే... తీసుకోండి... ఓటు మాత్రం నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న మాకు వేయండి. మంగళగిరికి కంపెనీలే వచ్చే అవకాశం లేదని ఎమ్మెల్యే ఆర్కే చెబుతున్నారు, నేను మంత్రిగా ఉండగా మంగళగిరి ఆటోనగర్ లో తెచ్చిన పైకేర్ అనే సాఫ్ట్ వేర్ కంపెనీలో ఈరోజు 580 మంది పనిచేస్తున్నారు. అధికారంతో పాటు అభివృద్ధి చేయాలనే సంకల్పం కూడా ఉంటేనే ఇది సాధ్యం. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే రాజధాని పనులు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తా. ప్రతిఏటా సింగిల్ జాబ్ నోటిఫికేషన్ తో ప్యూన్ నుంచి గ్రూప్-1 వరకు ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీచేస్తాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

# ప్రభాకర్‌రావుపై అరెస్టు వారెంట్..

- మొదటి పేజి తరువాయి

అయింది. ప్రభాకర్‌రావుతో పాటు మరో కీలక నిందితుడు శ్రవణ్‌కుమార్‌పై కూడా నాంపల్లి కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈ ఇద్దరిపై సీఆర్‌పీసీ సెక్షన్-73 కింద అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని కోరుతూ దర్యాప్తు అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు.. ప్రభాకర్‌రావు, శ్రవణ్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేస్తు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ప్రభాకర్‌రావు అజ్ఞాతంలోకి వెళ్లారు. విదేశాల్లో తలదాచుకొం టున్నారు. మరోవైపు ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టైన నిందితులు ఇచ్చిన వాంగ్మూలాలు, దర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌రావు కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్‌రావును భారత్‌కు రప్పించి అరెస్ట్ చేసి విచారిస్తేనే కేసు కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. ఈ కేసులో ప్రభాకర్‌రావుపై హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. ఆయన్ను విదేశాల నుంచి రప్పించేందుకు దర్యాప్తు అధికారులు సీబీఐ ద్వారా ఇంటర్‌పోల్ సహకారంతో రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్‌కు సహకారం అందిం చిన ప్రైవేటు వ్యక్తి శ్రవణ్‌పై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో అతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సమాయత్తమవుతోంది. ట్యాపింగ్ పరికరాలను ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేయడంలో శ్రవణ్ కీలకంగా వ్యవహరించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ట్యాపింగ్ కేసులో ఇప్పటికే నలు గురు పోలీస్ అధికారులను దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది. సుమారు 40 మంది కిపైగా పోలీస్ అధికారులు, సిబ్బందిని విచారించి వారి వాంగ్మూలాలను రికార్డు చేశారు.

# రేవంత్ రెడ్డి.... చంద్రబాబు మనిషి

- మొదటి పేజి తరువాయి

వైసీపీ ఎన్నికల సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కడప సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మద్దతుగా మాట్లాడుతూ, సొంత చెల్లెలు షర్మిలపై నిప్పులు చెరిగారు. వైఎస్సార్ పేరును సమాధి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని మండిపడ్డారు. "వైఎస్సార్ మరణం తర్వాత నన్ను, నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారు. నన్ను అన్యాయంగా 16 నెలలు జైల్లో పెట్టారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ అభిమానులు ఏనాడో సమాధి కట్టారు. ఇప్పుడు ఆయన సమాధి వద్దకు వెళతారంట! ఆయన చనిపోయిన ఇన్నాళ్ల తర్వాత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారట! నోటా ఓట్లు కూడా రాని కాంగ్రెస్ కు ఎవరైనా ఓటు వేస్తారా? రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్ కు ఎవరైనా ఓటు వేస్తారా? కాంగ్రెస్ కు ఓటేస్తే మన కళ్లను మనం పొడుచుకున్నట్టే. కాంగ్రెస్ కు ఓటేయడం అంటే టీడీపీని గెలిపించడం కాదా?వైఎస్సార్ వారసులంటూ వస్తున్న వారి కుట్రలను గమనిస్తున్నాం. వైఎస్సార్ చనిపోయాక ఆయనపై కుట్రలు చేసింది ఎవరు? మహానేత వైఎస్ఆర్ పేరు చార్జిషీట్ లో పెట్టింది ఎవరు? పైగా ఆయన పేరును మేమే చార్జిషీట్ లో పెట్టించామని మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన మీరా ఆయన వారసులు? నాకంటే 13 ఏళ్ల చిన్నవాడు అవినాశ్... చిన్నపిల్లాడి జీవితాన్ని నాశనం చేయడానికి చంద్రబాబు తదితరులు కుట్రలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు కడపలో రాజకీయ శూన్యతను సృష్టించి, ఆ శూన్యంలోకి ప్రవేశించాలని చూస్తున్నారు. వీళ్లసలు మనుషులేనా? అవినాశ్ ఎలాంటివాడో మీకందరికీ తెలుసు, అవినాశ్ ఎలాంటివాడో నాకు తెలుసు. అవినాశ్ కు బ్రహ్మాండమైన మెజారిటీ అందించి గెలిపించాలని కోరుతున్నా.

# అన్ని వర్గాల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం




- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పి అనీల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడుతో ఎన్నికల ప్రచారం
- చిలకలూరిపేట మండలం ఇర్లపాడులో పర్యటనలి

**న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:**అన్ని వర్గాల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పేర్కొన్నారు. చిలకలూరిపేట మండలంలోని ఇర్లపాడు, నాదెండ్ల మండలం గణపవరంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనీల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, ఆయా గ్రామాల్లోని ముఖ్యనాయకులతో కలిసి రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన నాయకులకు పార్టీ శ్రేణుల అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి ఆహ్వానించారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు లభించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై తమ ఓట్లను వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం పార్టీ, వర్గం వివక్ష చూపకుండా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలనను కొనసాగించారన్నారు. కూటమి నాయకులు టీడీపీ చంద్రబాబు అబద్ధపు మాటలు చెబుతూ అలవికాని వాగ్దానాలను చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసే కుటిల ప్రయత్నం చేస్తున్నారన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బూటకపు మాటలు చెప్పే కూటమికి ఆయా వర్గాల ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ అభ్యున్నతికి పాటు పడుతూ ప్రజా శ్రేయస్సుకు తోడ్పాటు అందించే యువనేతలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన పి అనీల్‌కుమార్ యాదవ్, కావటి మనోహర్ నాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారూ.

## ఎగ్గొట్టాలని ముందే డిసైడైన జగన్‌ను ఇంకా నమ్మాలా?: ప్రత్తిపాటి శరత్

- చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో ప్రత్తిపాటి శరత్ ప్రచారం



**న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:**రాష్ట్రంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టాలని ముందే డిసైడ్ అయి ఒక పథకం ప్రకారం ఇంతకాలం నాటకాలాడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఇంకా నమ్మాలా అని ప్రశ్నించారు మాజీమంత్రి, కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్. కోడ్ వస్తుందని తెలిసీ ఇంతకాలం ప్రజలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ఇప్పుడు కోర్టులు, ఈసీ, విపక్షాలంటూ నెపాలు వేసి తప్పించుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసగాళ్లకు మే 13న పోలింగ్‌లో ప్రజలు ఇచ్చే తీర్పుతో కళ్లు బైర్లు కమ్మి నేలమీదకు రావాలని పిలుపునిచ్చారాయన. శుక్రవారం చిలకలూరిపేట పురుషోత్తపట్నంలో తండ్రి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా శరత్ ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ఉన్నారు. స్థానిక ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. భారీ గజమాలలతో సత్కరించారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శరత్ జగన్ రెడ్డి మొదట్నుంచీ ఇలా అబద్ధాలు చెబుతూ, మోసాలు చేస్తునే వచ్చారని దుయ్యబట్టారు. యువతకు ఇస్తామన్న జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీలపై ఏం చేశారో చూసినా అది అర్థమవుతుందన్న శరత్ ప్రజలంతా ఫ్యాన్ రెక్కలు విరిచి మూలన పడేసి వీళ్లకు సరైన గుణపాఠం నేర్పాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా ప్రత్తిపాటిని, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా తోటకూరి శ్రీనివాస్



**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక పెద్ద వంగర ప్రతినిధి గుండెపుడి చైతన్య శర్మ:**
ఈరోజు అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దల పద్మ యొక్క అత్త అయినటువంటి గద్దల మైసమ్మ 80 మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి 2500/- రూపాయలను ఆర్థిక సహాయం చేసిన మన గొప్ప నాయకుడు మన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ ఇందులో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి ప్రభాకర్ సోమయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి సుధాకర్ చింత భాస్కర్ పాల బిందెల సంపత్.సత్తయ్య.గోపాల్.హరీష్.భాను.చాట్ల లక్ష్మీనారాయణ.గదేరాజు రోహిత్.వెంకటేష్. ఆలేటి మధు.గద్దల సోమ ఎల్లయ్య మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఎండి సమీనా గద్దల సులోచన మరియు గాదెరాజు మల్లమ్మ మంకాల అనిల్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

## 100 బైకులతో బీజేపీ బైక్ ర్యాలీ.



- దేశాన్ని కాపాడేది బిజెపి ప్రభుత్వమే.
- అజ్మీరా సీతారాం నాయక్ గెలుపుకై బైక్ ర్యాలీ.
- బిజెపి మండల అధ్యక్షులు గుండెవైన మల్లేష్.

**(న్యూస్ ఇండియా రిపోర్టర్ ఎల్లంకి వెంకటేష్ గూడూరు మహబూబాద్)**
గూడూరు మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్తలు 100 బైక్లతో బైక్ ర్యాలీ నిర్వహించారు గ్రామపంచాయతీ గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ అజ్మీర సీతారాం నాయక్ గెలుపుకై అహర్నిశలు బిజెపి కార్యకర్తలు పాటుతున్నట్టు గూడూరు మండల బిజెపి అధ్యక్షుల్లు 167 గుండెబోయిన మల్లేష్ తెలిపారు. దేశాన్ని కాపాడేది బిజెపి ప్రభుత్వం అని, మూడోసారి ముచ్చటగా బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని పది సంవత్సరాలు పాలించిన బిజెపి ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యకు వైద్యానికి తగిన గుర్తింపు పొందే విధంగా పథకాలను రూపొందించి ప్రజలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. అసెంబ్లీ ప్రవారి భాస్కర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి బత్తుల లక్ష్మణ్ అడ్డూరి చారి చెవులపల్లి దేవేందర్ రావు చుంచా బాలయ్య ముద్రకోలా శ్రీనివాస్ కోరా అనిల్ ముత్యం సురేష్ సాయిబాబా ఆవుల రాములు లాలు సీతారాం హమ్జా పాల్గొన్నారు.

## ఉమ్మడి టీడిపి అభ్యర్థి బీవీ విజయం కొరకు పార్లపల్లి లో జనసేన పార్టీ ఇంఛార్జి రేఖగౌడ్ ఎన్నికల ప్రచారం

**న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు గ్రామీణ, మే 10,**ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి
డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి విజయం కొరకు జనసేన పార్టీ ఇంఛార్జి రేఖగౌడ్ స్థానిక ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లికార్జున, ఎమ్మిగనూరు మండల జనసేన నాయకులు కర్ణం రవి, నియోజక వర్గ మీడియా ఇంఛార్జి గానుగ బాషా, పార్లపల్లి




జనసేన నాయకులు బజారీ, విరాస్వామి,అశోక్, రాజు,నితీష్, పార్లపల్లి గ్రామ టీడీపీ నాయకులు భీమా,తాజుద్దీన్ మరియు జనసేన టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తో శత్రుత్వం లేదు, మిత్రృత్వంమే.

- బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు పదేళ్లు పాలించిన కూడా అభివృద్ధి చేయలేదు.
- కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనావత్.రమేష్ నాయక్.

**(న్యూస్ ఇండియా రిపోర్టర్ ఎల్లంకి.వెంకటేష్ గూడూర్ మహబూబాబాద్)**మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య. మురళి నాయక్ తో నాకు శత్రుత్వం లేదు మిత్రుత్వంమే ఉన్నదంటూ గూడూరు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నూనవత్.రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం నూన నావత్ రమేష్ నాయక్ స్వగృహంలో పత్రిక సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాపై వచ్చిన ఆబండాలు అబద్ధమని కల్లబొల్లి మాటలు చెప్పి ఇతర వాళ్ళు చేస్తున్నారని ఇప్పుడు అవి ఏమీ పట్టించుకోనని ఆయన అన్నారు. ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అసెంబ్లీ ఎన్నికలలో ఆయన పోటీ చేసినప్పుడు తాను కూడా పోటీ చేయడం జరిగిందని ఇప్పుడు ఎలాంటి భేదాభిప్రాయం మాకు మేము అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి కాంగ్రెస్ పార్టీలో పార్లమెంటు ఎన్నికల బరిలో పోరిక బలరాంనాయక్ ను గెలిపించడానికి కృషి చేయడం జరుగుతుందని నూనవత్ రమేష్ నాయక్ పత్రిక సమావేశంలో అన్నారు. ఏదైనా తప్పు చేస్తే మా తప్పును మన్నించి ప్రాధేయపడుతున్నట్టు రమేష్ నాయక్ తెలిపారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలో గత పది సంవత్సరాలు పాలించిన రోజులలో ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో రెండు పార్టీలు విఫలమైందని రమేష్ నాయక్ ధ్వజమెత్తారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాల్లో రావాలంటే పార్లమెంటు స్థానాలలో ఎక్కువ సీట్లు గెలిచే విధంగా ప్రజలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, పోరిక బలరాం నాయక్ 30 నుండి 40 వేల మెజార్టీతో గెలిపించాలని తప్పకుండా ఆయన గెలుస్తాడని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్ లక్ష్మణ్ నాయక్, గోదాసి వెంకన్న, గోపగాని యాదగిరి, మండల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నాగోల్లో వైశ్య ఆత్మీయ సమ్మేళనం..

హాజరైన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి..



**ఎల్బీనగర్, మే 10 (న్యూస్ ఇండియా ప్రతినిధి):** ఎన్నికల ప్రచారంలో భాగంగా వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం మాజీ టూరిజం కార్పొరేషన్? చైర్మన్? ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నాగోల్ లోని వారి నివాసంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై ప్రసంగించారు. వ్యక్తిగతంగా తనకు చిన్నప్పటి నుంచి వైశ్యులతో అవినాభావ సంబంధం ఉందన్నారు. ప్రతీ వైశ్యుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేద వైశ్యులను ఆదుకునేందుకే తెలంగాణ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పార్లమెంటు ఎన్నికల్లో వైశ్యులు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మన మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, పబ్బ చంద్రశేఖర్, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, డా. ఏఆర్ గుప్త, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మళ్లీ కనిపించని రీతిలో ఓటర్ల తీర్పు ఉండాలి: ప్రత్తిపాటి స్వాతి

- చిలకలూరిపేట మదర్ థెరిసా కాలనీలో ప్రత్తిపాటి స్వాతి ప్రచారం



**న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:**చిలకలూరిపేటలో, రాష్ట్రంలో మళ్లీ వైకాపా కనిపించని రీతిలో ప్రజలతీర్పు ఉండాలని విజ్ఞప్తి చేశారు మాజీమంత్రి, స్థానిక కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె డాక్టర్ స్వాతి. నమ్మి అధికారం ఇచ్చారు కదా అని ఏమైనా చేయొచ్చని విర్రవీగిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, స్థానిక అవినీతి మొక్కకు కళ్లు తెరుచుకునేరీతిలో ప్రత్తిపాటి పుల్లారావుకు ఆధిక్యం అందించాలని ఆమె కోరారు. శుక్రవారం చిలకలూరిపేట 38వ వార్డు మదర్ థెరిసా కాలనీలో ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా స్వాతి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేసి కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. స్థానికుల ఆమెకు ఘనస్వాగతం లభించింది. నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాతిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె జగన్ లాంటి ముఖ్యమంత్రి, వైకాపా లాంటి పార్టీ అయిదేళ్లు అధికారంలో ఉండడం వల్ల చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ విలువ అందరికీ మరింత బాగా తెలిసి వచ్చిందన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికల తేదీ వస్తుందా అధికార పక్షాన్ని వదిలించుకుందామాని ప్రజలంతా ఎదు ర చూడడం బహుశా రాష్ట్ర చరిత్రలో ఇటీవల ఇదే మొదటిసారి కావొచ్చన్నారామె.

## బూర నరసయ్య గౌడ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

● ఎమ్మార్పీఎస్ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ



చౌటుప్పల్. మే 10. న్యూస్ ఇండియా.భువనగిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగలతో కలిసి ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు సోమన్న మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధనకై మాదిగలంతా రాజకీయాలకతీతంగా ఈసారి బిజెపి పార్లమెంట్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి ముగింపు ఇవ్వాలని అందుకుగాను మాదిగ, మాదిగ ఉపకులాలు ఈసారి రాజకీయాలకతీతంగా బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మన విద్యార్థుల భవిష్యత్తు కై ఈసారి కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్ర ఆవిష్కరణ చేసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బోయ ఇందిర సంజీవ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, బీసీ సంఘం నాయకులు గుడిపురం మహేష్, పంతంగి గ్రామ బిజెపి యూత్ నాయకులు బోయ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం:పల్లె శేఖర్ రెడ్డి





చౌటుప్పల్. మే10.న్యూస్ ఇండియా.సిపిఐ పార్టీ బలపర్చిన పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఆయన గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని పలువార్డులలో శుక్రవారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులంతా బిజెపిని గద్దెదించాలని తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగర్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం10 సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కులం,మతం పేరుతో రాజకీయం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమికి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన చామల కుమార్ కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, కొందూరి వెంకటేష్, ఉడుత రామలింగం,రొండి నరసింహ, టంగుటూరి రాములు, గుండెబోయిన భాస్కర్, ఉడుత రాజు, మనోహర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవుల ద్వారా ఆస్తులను కాపాడుకోవడానికి పాలక పార్టీల అభ్యర్థుల పోటీ







● ఎంసిపిఐ(యు) ను గెలిస్తే చట్టసభలలో ప్రజల గొంతుకనవుతాం ప్రజల గొంతుక అవుతాం
● ఎంసిపిఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్

(శేరిలింగంపల్లి న్యూస్ ఇండియా తెలుగు మే 11)ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వామపక్షాలు బలపరిచిన ఎం సి పి ఐ యు అభ్యర్థి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు అభ్యర్థి వనం సుధాకర్ మాట్లాడుతూ.. అధికారం,పదవుల కోసం ప్రజలను మోసపూరిత మాటలతో ప్రధాన పాలక పార్టీలు ఈ ఎన్నికలలో పాల్గొంటున్నాయి. కుల మత ప్రాంతీయ అసమానతలతో పదవులను పొందే జిమ్మిక్కులను ప్రజలు ఓట్ల ద్వారా తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అధికారం కు మళ్ళీ వస్తే రాజ్యాంగాన్ని అరుస్తామని చెబుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ఆర్థిక విధానాన్ని దోపిడీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దార దత్తం చేసి దేశాన్ని దివాళి దించిన చరిత్ర ఉందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బంగారు తెలంగాణ పేరుతో పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసం చేసి అప్పుల తెలంగాణ గా మార్చిందని ఆరోపించారు. బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రంగులు వేరైనా వీటి విధానాలు ఒకటేనని అన్నారు. కోట్ల రూపాయల అధిపతులను ఈ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని వారు రాజకీయ వ్యాపారంగా చూడడానికి మాత్రమే ఎన్నికలు నిలబడ్డారని ప్రజలు వీరి నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల మీద మాట్లాడే కమ్యూనిస్టు పార్టీ ఎం సి పి ఐ యు పార్టీ మాత్రమే అని భూ పోరాటాలను ఆర్థిక పోరాటాలను సామాజిక పోరాటాలను ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని సామాజిక మార్పు కోసం ఎం సి పి ఐయు పాటుపడుతుందని అన్నారు. కంప్యూటర్ గుర్తుతో ఈ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్లో పోటీ చేస్తున్నప్పటికీ ఇక్కడ కార్మిక రైతు సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యలను పార్లమెంట్లో చట్టసభలలో ప్రజల గొంతుకై వినిపిస్తుందని అన్నారు కావున ప్రజలు దోపిడి అవకాశవాద పాలక మతోన్మాద పార్టీలను తిరస్కరించాలని ఎల్లవేళల ప్రజల కోసం పనిచేసే ఎం సి పి ఐ యు పార్టీని కంప్యూటర్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

మియాపూర్ ప్రాంతంలోని పోగుల ఆగయ్య నగర్,మత్త మబుపేట్,జేపీఎన్ నగర్, స్టాలిన్ నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్, న్యూ కాలనీ,ఓంకార్ నగర్,నడిగడ్డ తండా,టేక్ నరసింహ నగర్, మియాపూర్,ముజాఫర్ అహ్మద్ నగర్ లలో అభ్యర్థి ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్,సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు తాంద్ర కళావతి, పి భాగ్యమ్మ, జిల్లా సీనియర్ నాయకులు యార్లగడ్డ రాంబాబు,ఏఐఎఫ్బి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గూడ లావణ్య, బి విమల,జిల్లా నాయకులు మైదం శెట్టి రాణి, జయ లక్ష్మి,టీ పుష్పలత,ఎ ఐ యఫ్ డివై నాయకులు బుసాని రవి,దాసరి కీర్తి, కె శరీస్,డివిజన్ నాయకులు యం.చందర్ యం రాజు,దార లక్ష్మి, టీ నర్సింగ్,కె రాజు,పార్టీ నాయకులు వనం రాధా షెల్లా తిరుపతి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేశం గెలుపు ఖాయం: బొడ్డు శ్రీనివాస్ రెడ్డి



చౌటుప్పల్. మే 10. న్యూస్ ఇండియా.
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని చౌటుప్పల్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ లు స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటీ 11వ వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఓటర్ ను కలిసి కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్నటువంటి 6 గ్యారంటీలో వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ తెలంగాణ అభివృద్ధి అంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతో సాధ్యమని ,క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ఈ కార్యక్రమంలో భూత్ ఇన్చార్జులు మలిగే బాలకృష్ణ ,రెడ్మోని మల్లేష్, గోలి శ్రీనివాస్ ,సూరి బాలరాజ్ , ఎండి ఖదీర్ , బీఆర్ఎస్ నాయకులు ఎరుకలు మల్లేశం. గోశిక సత్యం .గుణమని జానీ యాదవ్ . కొలను విజయ్. గజ్జల శ్రీకాంత్ .చింతగింజ గణేష్. కప్పర్ నరసిం .మాలిగే రాజు. గోషిక భాస్కర్ .పెరపెల్లి సాయి. తదితరులు పాల్గొన్నారు.

## ఎండి జహంగీర్ ను భారీ మెజారీటితో గెలిపించుకుందాం: గోశిక స్వామి



చౌటుప్పల్. మే 10. న్యూస్ ఇండియా.భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి ప్రజల మనిషి ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తి ఎండి జాహింగిర్ అని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గోశిక స్వామి అన్నారు. చౌటుప్పల మున్సిపాలిటీలో 9,10 వ వార్డులో ఇంటింటి ప్రచారంలో చేనేత కార్మిక సంఘం నాయకులు శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోశిక స్వామి గ మాట్లాడుతూ ఎండి జాహింగిర్ గత 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల మీద జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేసి సమస్యల పరిష్కారానికై కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఈసారి పార్లమెంటు ఎలక్షన్లో అవకాశవాద కాంగ్రెస్ ను, ఏర్పాటు వాదం బీఆర్ఎస్ ను,మతోన్మాద బిజెపిని ఓడించాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై పనిచేస్తూ సొంత ఇల్లు కూడా లేనటువంటి జాహింగిర్ ని గెలిపించి ప్రజా సమస్యల వాణిని పార్లమెంటులో వినిపిస్తాడని అన్నారు. నిరుపేద అయిన జహంగీర్ ను పార్లమెంటుకు పంపాల్సిన బాధ్యత మనందరి పైన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గోశిక కరుణాకర్, గుర్రం నరసింహ, గంజి రామచంద్రం, కందగట్ల ఆనంద్, 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు భత్తుల లక్ష్మయ్య, నాయకులు జిల్లా శ్రీనివాస్, రుద్ర యాదగిరి, దీప, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పాత గ్రామంలో ప్రచారం నిర్వహించిన: స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



ఎల్బీనగర్, మే 10 (న్యూస్ ఇండియా ప్రతినిధి): మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ అని ఎంత భారీ మెజార్టీతో గెలిచిపించాలానే లక్ష్యంతో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. పాత గ్రామంలో శాంతివనం టౌన్షిప్, కాస్ బాగ్, పోచమ్మ బస్తి, గాంధీబొమ్మవిధి, గుడాల బస్తి, కమ్మరి బస్తి, చాకలి బస్తి, కుమ్మరి బస్తి,అనుమగల్, సాయి కాలనీ, అయ్యప్ప కాలనీ, నక్క బస్తి లలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలసి ప్రధాని మోదీ ప్రజాసంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల మనిషి, బడుగు బలహీన వర్గాల నాయకుడు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ కి కమలం పువ్వు గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటేయాలని, మరోమారు నరేంద్ర మోడీని ప్రధానిగా చూడాలని, బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు బిజెపి పట్ల సానుకూలంగా ఉన్నారని, మల్కాజ్గరి పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మల్కాజ్గరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి బాస్కర్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీప్రియ యాదగిరి గౌడ్, గంగాని శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మాద లావణ్య శంకర్ గౌడ్



**వలిగొండ మే 10 న్యూస్ ఇండియా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మాద లావణ్య శంకర్ గౌడ్,తో పాటు సుమారుగా 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన స్థానిక స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ అభ్యర్థికి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,ఎంపీపీ రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి,గరిసె రవి,పబ్బు ఉపేందర్, గూడూరు శివశాంత్ రెడ్డి,బొల్ల శ్రీనివాస్,ఎంపీటీసీ నోముల మల్లేష్,బాలస్వామి,జంగం శంకరయ్య,కందుల శ్రీను,సిరికొండ జహంగీర్,కందుల నరేష్,మహ్మద్ జాని,రేపాక శ్రీనివాస్ రెడ్డి,కందుల మహేష్,కొండం అశ్విన్ కుమార్,మహేష్,నర్సింహ,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి లివైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరిక

● కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లాలి ప్రధాన కార్యదర్శి మర్రిలి భాస్కర్‌లి యాదవ్ కుటుంబంతో పాటు మరో 50 మంది చేరికలి



**న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:** కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత 58 నెలలుగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి సంస్కరణలను చూసి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలను వీడి తమ పార్టీలో చేరుతున్నట్లు చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్‌యాదవ్ కుటుంబ సభ్యులతో పాటు మరో 50 మంది శుక్రవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో వీరికి పార్టీ కండువాలను కప్పి కావటి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మర్రి భాస్కర్‌యాదవ్, పద్మా దంపతులతో పాటు సొలస గ్రామానికి చెందిన మరో 50 మంది ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహిళలు ఉండడం విశేషం.

## అరూరు గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**వలిగొండ మే 10 న్యూస్ ఇండియా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామంలో వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన పై పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. పార్లమెంటు ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అల్లర్లు గొడవలకు తావివ్వకుండా ఓట్లను వేయాలని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఏఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి, కర్ణాటక స్పెషల్ ఫోర్స్ టీం పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణా శిబిరము



**వలిగొండ మే 10 న్యూస్ ఇండియా ప్రతినిధి** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల మైదానంలో 10 వ రోజు రాష్ట్ర క్రీడా యువజన క్రీడల ఆద్వర్యంలో జిల్లాలోనీ గ్రామీణ బాలబాలికలకు ఖో ఖో, వాలీబాల్ వేసవి క్రీడా ఉచిత శిక్షణ 10 వ రోజు సందర్భంగా క్యాంపులో శిక్షణ పొందుతున్న 150 మంది క్రీడాకారులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులకు అరటి పండ్లు, గుడ్లు అందించడం జరిగింది.దాత ఎడవెల్లి అనిల్ కుమార్ ఈ వేసవికాలంలో ఇంటి వద్ద ఉండి తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ స్టార్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలేపాక బిక్షపతి,బత్తిని సైదులు,మల్లేష్,పీ ఈ ట్ రమేష్, మైసొల్ల శ్రీకాంత్,నిరుడు భాను,నరేష్,మధు,వాకర్ సభ్యులు మరియు క్యాంప్ఇంచార్జ్,సాయికుమార్,మచ్చగిరి గ్రామ యువత పాల్గొన జరిగింది.ఎస్ వి జడ్ పి హెచ్ ఎస్ వలిగొండ. ఖో- ఖో మరియు వాలీబాల్ క్రీడా మైదానం పోలేపాక సాయికుమార్, మచ్చగిరి క్యాంప్ నిర్వహణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి: ప్రత్తిపాటి.

లింగంగుంట్ల, కావూరులో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి ప్రచారం.

**న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న :**
చిలకలూరిపేట: ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఏమాత్రం విజ్ఞత ఉన్నా పథకాల నిధుల విషయంలో ఎన్నికల సంఘం సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. ఎప్పుడో జనవరిలో బటన్లు నొక్కిన వాటికి కూడా ఈరోజు వరకు ఎందుకు ఖాతాల్లో నిధులు వేయకుండా నిలుపుదల చేశారో, ఆ వేల కోట్ల రూపా యలు ఎటు మళ్లించారో, ఎవరికి దోచిపెట్టారో చెప్పాలన్నారు. శుక్రవారం చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల, కావూరులో ప్రత్తిపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఆయనకు పూలు చల్లుతూ అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించిన ప్రత్తిపాటి ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. ఆసరా, కల్యాణమస్తు, షాదీతోఫా, విద్యా దీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ, చేయూత, ఈబీసీ నేస్తం పేరిట ఇవ్వాల్సిన నిధుల్ని స్వార్థరాజకీయాల తో, దివాళకోరుతనంతో జగన్ లబ్దిదారులకు అందుకుండా చేశారని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి. న వ రత్నాలు అంటూ తెచ్చిన అన్ని పథకాల విషయంలో అయిదేళ్లుగా ఇలానే కోతలు పెట్టి ప్రజ లను మోసం చేశారని వాపోయారు. ఉదాహరణకు అమ్మఒడిని తీసుకుంటే ఇంట్లో ఒకరికే ఇచ్చారని.. అది కూడా ఐదేళ్లు అమ్మఒడి అందుకున్న వారు ఈ రాష్ట్రంలో ఎవరూ లేరన్నారు ప్రత్తిపాటి. కొంతమందికి మూడేళ్లు, మరికొందరికి నాలుగేళ్లు ఇచ్చి దగా చేశారన్నారు. అందుకే జగన్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి వచ్చిందన్న ప్రత్తిపాటి ధనదాహం ఉన్న ఏ ముఖ్యమంత్రి అయినా ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకోవాల్సిందేనని అభిప్రాయపడ్డారు. పేద ప్రజలకు భారమైనా పర్వాలేదు.. జే బ్రాండ్ మద్యం తాగాలని బలవంతంగా తాగిస్తున్నారని మండి పడ్డారు. రూ.60 ఉన్న క్వార్టర్ సీసాను రూ.200 చేశారన్నారు. కానీ అవ్వాతాతలకు ఇచ్చే పింఛన్‌ను పెంచడానికి మాత్రం ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. జేబులో డబ్బులు ఇచ్చినట్లు, సొంత ఆస్తులు పంచినట్లు ఏడాదికి రూ.250 చొప్పున పెంచారని ఎద్దేవా చేశారు. జగన్ పథకాల్లో మెలికలు, కోతల విషయాన్ని ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో గానీ, పాదయాత్ర చేసేటప్పు డు ప్రజలకు చెప్పారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి, మోసగాడు జగన్‌రెడ్డి పార్టీకి ఉన్న ఆ తేడాను ఇప్పటికే ప్రజలు కూడా గ్రహించారన్నారు ప్రత్తిపాటి. కూటమి ప్రభుత్వం వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఏప్రిల్ నెల నుంచే రూ.4 వేల పింఛన్‌ను 66 లక్షలమందికి ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు.




## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

● స్వాములవారి లింగోటంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**చౌటుప్పల్. మే 10. న్యూస్ ఇండియా.** చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు చౌటుప్పల్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, నాయకులు బోడిగె ఆనంద్ గౌడ్ ల ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు .కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ డిల్లి జనార్దన్ రెడ్డి, మునూరుకాపు సంగం ప్రధానకార్యదర్శి కేశెట్టి కృష్ణ, రజక సంఘమ్ అధ్యక్షులు బాతరాజు వెంకటేష్, విశ్వకర్మ మనిమయ సంగం అధ్యక్షులు పంతంగి బిక్షమాచారి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

● పలు గ్రామాలలో గడపగడప ప్రచారం..
● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి..



**ఇబ్రహీంపట్నం, మే 10 (న్యూస్ ఇండియా ప్రతినిధి):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మంచాల మండలం బుగ్గ తండా, పటేల్ చెరువు తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మెగావత్ మోహన్ నాయక్, మేగావత్ లక్ష్మా నాయక్, సపావట్ లచ్చిరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఊబిలో నరేంద్ర మోడీ (బిజెపి) ప్రభుత్వం..

ఏఐయూటిసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య..



**ఎల్బీనగర్, మే 10 (న్యూస్ ఇండియా ప్రతినిధి):** అవినీతి ఊబిలో కురుకపోయినా నరేంద్ర మోడీ (బిజెపి) ప్రభుత్వం
ఏఐయూటిసి ప్రచురించిన పుస్తక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఏఐయూటిసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్చడంతో పాటు, ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం యొక్క అవినీతిని ఈ పుస్తకంలో సరళంగా వివరించడం జరిగిందని అన్నారు. సమాచార హక్కు చట్టంలో ఉన్న నిబంధనలను మార్చడంతో పాటు, కార్పోరేట్ శక్తులకి 16 లక్షల కోట్ల రుణమాఫీ, లోక్పాల్, లోకయుక్త చట్టాలను పట్టించుకోకపోవడం చూస్తే తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందని మోడీ భయాందోళనకు గురి అవుతున్నారని అన్నారు. 50 వేల కోట్ల విలువ చేసే ఎల్ఐసి వాటా ను ఆదానికి అప్ప చెప్పడం, ఎయిర్ ఇండియాను టాటా కంపెనీకి అప్ప చెప్పడం, అమీత్షా కుమారుడు జైస యొక్క ఆస్తి 16 వేల రెట్లు పెరగడం, ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో సింహ భాగాన్ని (6565 కోట్లు) బిజెపి విరాళాల రూపంలో పొందడం, కరోనా కాలంలో పీఎం కేర్స్ నిధి పేరుతో సేకరించిన విరాళాలను, ఖర్చులను బయట పెట్టకపోవడం, ఆదాని అంబానీ ల కోసం కారు చౌకగా ప్రభుత్వ సంస్థలను అప్పజెప్పడం ప్రభుత్వం నుంచి లబ్ధి పొందే విధంగా కార్పొరేట్ శక్తులకు అవకాశాలు కల్పించడం. విజయ మాల్యా, నీరా మోడీ లాంటి బ్యాంకు ఎగవేత దారులను దేశాలను దాటించడం, ప్రభుత్వం యొక్క అవినీతిని కాగ్ సంస్థలు బయటపెట్టిన బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం అనేక అవినీతి అంశాలు ఈ పుస్తకంలో పొందపరచబడి ఉన్నాయని మోడీ ప్రభుత్వం యొక్క అవినీతిని ఆధారాలతో పొందపరచడం జరిగిందని ఓరుగంటి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, భువనగిరి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, ఏఐటీయూసీ నాయకులు కాటమరాజు, చెక్క యాదగిరి, ఆనంద్, మల్లేష్, రవి, దీప్లా నాయక్, కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో జులై-1నే అందరికీ రూ.7వేల పింఛను: ప్రత్తిపాటి స్వాతి

- చిలకలూరిపేట 38వ వార్డులో ప్రత్తిపాటికి మద్దతుగా స్వాతి ప్రచారం



న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న:జులై-1వ తేదీన ఇంటింటికీ రూ.7వేల పింఛన్ అందాలంటే కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె డాక్టర్ స్వాతి. రూ.4వేల పింఛను ఇస్తామని ఇప్పటికే మేనిఫెస్టోలో పెట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆ మొత్తాన్ని ఏప్రిల్ నుంచి బకాయిలతో సహా చెల్లిస్తారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఈ పెరిగిన పింఛను ప్రయోజనాలన్నీ అందుకోవాలంటే ప్రజలంతా రేపు మే 13న పోలింగ్ రోజు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు ఆమె. శుక్రవారం తనతండ్రి ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు మద్దతుగా డాక్టర్ స్వాతి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చిలకలూరిపేట 38వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు అభివాదాలు చేస్తూ సైకిల్ గుర్తుపై ఓటేసి చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ప్రత్తిపాటిని, నరసరావుపేట ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం హామీ ఇస్తోన్న సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు స్వాతి. స్థానికులతో ఆమె మాట్లాడుతూ ఏడాదిలోగా స్థానికంగా మౌలిక వసతుల పరంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి ఆమెకు ఘనస్వాగతం లభించింది. బుల్లెట్ ఎక్కి కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

## అక్కా మా అత్తమ్మ బుట్టా రేణుక ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది...

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి





న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే 10,ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక 8వ వార్డ్ నందు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బివై.రామయ్య లో అభ్యర్థిత్వాలను బలపరుస్తూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు అందించారని గుర్తుచేశారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైయస్.జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు,నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏ ముఖం పెట్టుకొని "పేట"కు వస్తారు జగన్..?ప్రత్తిపాటి.

న్యూస్ ఇండియా చిలకలూరిపేట మే 11 పల్నాడు జిల్లా రిపోర్టర్ ప్రత్తిపాటి చిన్న



చిలకలూరిపేట: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చిలకలూరిపేటకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకు ని ఇక్కడకు ప్రచారానికి వస్తారని ప్రశ్నించారు మాజీమంత్రి, స్థానిక కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. హామీ ఇచ్చి.. పెండింగ్‌లో ఉన్న 10ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదో కారణం చెప్పాలని ముఖ్యమంత్రికి ప్రశ్నలు సంధించారు. సీఎం జగన్ ప్రచారం నిమిత్తం చిలకలూరిపేట కు రానున్న నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని క్యాంపుకార్యాలయంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడితో కలిసి మీడియాతో మాట్లాడారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఆయన మీ బిడ్డనంటూ యడవల్లిలో దళితుల్ని మోసం చేసిన జగన్ వారికి పట్టాలు ఎందుకు ఇవ్వలేదని తొలి ప్రశ్న సంధించారు. అలానే 98% పూర్తయిన 4,512 టిడ్కో ఇళ్లు ఐదేళ్లుగా ఎందుకు పూర్తిచేసి లబ్దిదారులకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగనన్న కాలనీల పేరిట జరిగిన భారీ అవినీతిలో జగన్, స్థానికమంత్రి పాత్ర ఏమిటో కూడా ప్రజలకు చెప్పాలన్నా రు ప్రత్తిపాటి. పేదవాడి పేరిట నియోజకవర్గంలో రూ.50 కోట్లు కాజేయడానికి సిగ్గుందా అని దుయ్యబట్టారు. చెల్లెమ్మ అడిగిందని రూ.65 కోట్లు ఇస్తున్నట్లు ఊదరగొట్టిన జగన్, తర్వాత ఒక్కరూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదు, చిలకలూరిపేట దాహార్తి తీర్చే అమృత్ పథకం ఎందుకు పూర్తి చేయలేదనీ నిలదీశారు ప్రత్తిపాటి. 35 వేలమంది ముస్లిం మైనార్టీలు నివసించే చిలకలూరిపేటలో ఆటోనగర్ పూర్తి చేసి ఉంటే మహీంద్రా, టాటాలు వంటి పెద్ద కంపెనీలు వచ్చే అవకాశం ఉన్నా దానిని ఎందుకు పట్టించుకోలేదు? కొండవీడు కోటను ఎందుకు పట్టించుకోలేదు ? కేంద్రీయ విద్యాలయం ఏమైంది? వెయ్యిమంది పేద మైనార్టీ విద్యార్థులు చదువుకునేందుకు తాను తెచ్చిన హాస్టల్ ఎందుకు పూర్తి చేయలేదన్నారు? ఎత్తిపోతల పథకాలను ఏం చేశారో కూ డా చిలకలూరిపేట ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ప్రత్తి పాటి. నియోజకవర్గం మొత్తం రహదారులు దెబ్బతిన్నాయని.. యడ్లపాడు మండలంలో రహదారులపై సీఎం జగన్‌రెడ్డి తిరగగలరా అని ప్రశ్నించారు. రెండేళ్లపాటు బైపాస్ జాప్యానికి కారణం ఏంటని ప్రశ్నించారు. అనంతరం మాట్లాడిన మల్లెల రాజేష్ నాయుడు చిలకలూరిపేట ప్రజలు పార్టీలకు అతీతంగా ఆలోచించి మోసం చేసిన వాళ్లను పక్కనపెట్టి మంచి చేసిన, చేసే వాళ్లకే అవకాశం ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల పేరిట విడదల రజిని చేసిన మొట్టమొదటి మోసం బ్రహ్మాండంగా డబ్బులు వసూలు చేయడమే అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో గుంటూరు ఛానల్ పొడిగింపు పనులనూ మంత్రి గానీ, వైకాపా ప్రభుత్వం గానీ ఏరోజు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాపు కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు ఇస్తానని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. విదేశీ విద్యకు నోచుకోకుండా చేసిన జగన్‌రెడ్డి ఏముఖం పెట్టుకుని చిలకలూరిపేటలో ఆఖరి సభను పెట్టుకున్నారంటే నిజంగా ఆయన ధైర్యానికి ఏం చెప్పాలో తెలియని పరిస్థితి అని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేట రైతులను, దళితులను మోసం చేసి వ్యాపారుల నుంచి దండుకుంటున్న విడదల రజినీని ఇక్కడ తరిమితరిమి కొడతారనే భయంతో జగన్‌రెడ్డిని బతిమిలాడుకొని గుంటూరు పారిపోయిందన్నారు. ఇప్పుడు చిలకలూరి పేట సరిహద్దులు కూడా తెలియని వ్యక్తి మనోహర్‌ను ఇక్కడకు తెచ్చారన్నారు. అతడు గుంటూరులో చేసిన దందాలు సరిపోక ఇక్కడికి వచ్చి కాపు కులాన్ని అడ్డుపెట్టుకొని మోసం చేస్తున్నారన్నారు. ఇవన్నీ గమనించే ప్రజలు ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి....






- ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి...
- ఎన్నికల విధులలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్ .విజయ రావు ఐపియస్...
- కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ...

న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్,మే 10,మే 13 తేదీ , 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు లలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్ .విజయ రావు ఐపియస్ , కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ కలిసి శు క్రవారం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల దగ్గర పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి సంబంధిత పోలీసు అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు బందోబస్తు, భద్రత ఏర్పాట్లు గురించి ఆరా తీశారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాల నిఘా, వీడియో కెమెరాలు , పోలీసు బలగాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూల్ రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రేంజ్ డీఐజీతో పాటు కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపీఎస్, డీఎస్పీలు శివ నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి ,బి.సీతారామయ్య, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు .

## సుండి పెంట లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు.





న్యూస్ ఇండియా సుండి పెంట మే 10:నంద్యాల జిల్లా ఆత్మకూరు తాలూకా
శ్రీశైల మండలం సుండి పెంట గ్రామంలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. వందల మందికార్యకర్తలతో స్థానిక బస్టాండ్ నుండి స్టోర్ సెంటర్ వరకు అక్కడ నుంచి వెస్టన్ కాలనీ వరకు. తిరిగి అక్కడ నుంచి పెట్రోల్ బంక్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ శ్రీశైలం ఇన్చార్జ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. జై తెలుగుదేశం పార్టీ జై చంద్రబాబు నాయుడు జై బుడ్డా రాజశేఖర్ రెడ్డి అని పార్టీ కార్యకర్తలు అభిమానులు కేకలు వేశారు. సుండి పెంట రోడ్లన్నీ పసుపు మయం చేశారు. ఈ ర్యాలీలో పిల్లలు సైతం పాల్గొని జై జై తెలుగుదేశం అని కేకలు వేయడం. ఇది గమనించిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాణాసంచ తో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రోడ్లన్నీ కార్యకర్తలతో అభిమానులతో కిక్కిరిసిపోయాయి. అభిమానులు శ్రేయోభిలాషులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అంతేకాకుండా మండుటెండలను లెక్కచేయకుండా తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి .స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమామహేశ్వరరావు. జంకె రామ సుబ్బారెడ్డి. తేజ .గాదం మల్లేష్. నాగేళ్ల రూపస్ నాగేళ్ల సురేష్. మైల శీను. కన్నయ్య. జెడ్డా సామెల్. జెడ్డా రవి. అడుసుమిల్లి సుబ్బారావు. మత్తయ్య. స్థానిక బిజెపి నాయకులు గెల్లి వెంకటేశ్వర్లు. మల్లికార్జున. మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొని ఈ ర్యాలీని జయప్రదముగా జరిగించారు.

## పట్టణం లో పద్మశాలి కుల బాంధవుల ఆత్మీయ సమావేశం, హాజరైన ముఖ్య అతిథులు..

- ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి
- కర్నూలు ఎంపి డా సంజీవ్ కుమార్ , కుటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థన

న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే 10,ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక తేరుబజార్ నందు గల పద్మశాలి కళ్యాణ మండపంలో ఎమ్మిగనూరు పట్టణంలోని పద్మశాలి కుల బాంధవులు ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఎంపి డా సంజీవ్ కుమార్ తో కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి లు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అప్పుల పాలై అంధకారం లోకి వెళ్ళేలా చేశారని, మళ్ళీ రాష్ట్ర పురోగతికి, మన భవిష్యత్తుకు, మన పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్రానికి సీఎం గా నారా చంద్రబాబు నాయుడు ను, ఎమ్మిగనూరు నియోజక వర్గ ఎన్డీయే కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి నీ, కర్నూలు ఎన్డీయే కూటమి టీడీపీ ఎంపీ అభ్యర్థిగా కురువ సామజిక వర్గానికి చెందిన బస్తిపాటి కురువ నాగరాజు ను తమ అమూల్యమైన రెండు ఓట్లను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



Printed, Published and Owned by M Ramesh, Printed at KRK Printers #2-3-703, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana- 500013, Published at # 502, Kubera Towers, Narayanaguda, Hyderabad, Telangana -500029, Editor : M Ramesh,
RNI NO: TELTEL/2021/81802, CELL NO: 6303006954, newsindiatelugudaily@gmail.com

న్యూస్ ఇండియా
నిజం మా ఇజం

# జిల్లా కలెక్టర్ గారు మా సమస్యలు పరిష్కరించండి.

- స్థానికంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిస్టర్లను ఇక్కడే కొనసాగించాలి.
- కాంట్రాక్టర్స్ గా పని చేస్తున్న డాక్టర్లకు సిస్టర్లకు పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలల జీతాలు చెల్లించాలి.
- విద్యార్థులకు ఇక్కడే ఎగ్జామ్స్ రాసే అవకాశాన్ని కల్పించాలి.
- ఈ సమస్యలపై మండల తహసిల్దార్ గారికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఐఎఫ్టియు వినతి పత్రం ఇచ్చారు.

**న్యూస్ ఇండియా సుండి పెంట మే 10:**శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ ప్రాథమికఆరోగ్య కేంద్రం. డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కి శ్రీశైలం మండల తాసిల్దార్ వారిద్దరికీ టఎ.ఫ్ టి యుఈ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండల తాసిల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ. జూనియర్ కళాశాలలో. సూపర్బ్ పరీక్షలు 29వ తారీకు నా నంద్యాల జిల్లాలో రాయాలని అధికారులు చెప్పారని అయితే భారీ ఎండల వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుంది. గతంలో విద్యార్థులు ఇక్కడే ఎగ్జామ్స్ రాసేవారని చెప్పడం జరిగింది .స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్ గారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాను అని చెప్పటం జరిగింది.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ స్థానిక డిప్యూటీ సివిల్ సర్జన్ గారికి వినతి పత్రం ఇచ్చి వారితో మాట్లాడుతూ.శ్రీశైలం సుండి పెంట లింగాలబి గట్టు. పక్కనే ఉన్నటువంటి చెంచు గుడాలు. కలిపి దాదాపు 42 వేలకు పైగా జనాభా కలిగిన వీరంత.శ్రీశైలం ప్రాజెక్టు. ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య కేంద్రం. నందు ఎప్పటినుంచో వీరు పని చేస్తున్నారని. అయితే ఇక్కడ లేని

ఉద్యోగాలను ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు క్రింద మార్చి 2023 వరకు ఇరిగేషన్ ద్వారా వారికి వేతనాలు అందించారు.

గత ఏడాది లో మెటర్నిటీ అసిస్టెంట్ పోస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా లేవు అని విధులు చేస్తూన్న వారిని తొలగించడంతో .మళ్లీ కమిషనర్ గారిని వారు కలిసి మళ్ళీ విధులో చేరారు . ఇప్పుడు ప్రస్తుతం మళ్లీ పోస్టులను నిలుపుదల చేసి వేతనాలు ఆపేశారు.

సుండిపెంట లో సుమారుగా ఇరవై వేల మంది ప్రజలు నివసిస్తున్నారు అయితే గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులకు సుఖమైన ప్రసుతికి ఆసుపత్రిలో మెటర్నిటీ అసిస్టెంట్ ఎంతగానో ఉపయోగపడుతోంది.వీటన్నిటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని.





స్థానిక.ప్రభుత్వ వైద్యఆరోగ్య కేంద్రం నందు. ఇప్పటికే కాంట్రాక్టు డాక్టర్లకు సిస్టర్లకు పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అయితే ఎంతో కాలం నుండి ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వీరిద్దరిని. ప్రజఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టు కోవాలన్నారు. ఆయన మాట్లాడుతూ. కాంట్రాక్ట్ బేసెస్ కింద ఐదు మంది డాక్టర్లకు ఆరు నెలల నుండి విధుల్లోకి రావట్లేదని. ప్రభుత్వం దగ్గరబడ్జెట్ లేదని. వారు చెప్పారు, సిస్టర్లు. పరిశుద్ధ కార్మికులు. జీతాలు రాకపోవడంతో ఇబ్బందిగా ఉందనికేవలం ఇద్దరం మాత్రమేప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపా రూ, ఇద్దరు సిస్టర్లు రెగ్యులర్గా. ఉన్నామని అయితే ఇక్కడ సరిగా డెలివరీ జరగట్లేదనివారిద్దరినిమార్చాలని. వారిద్దరిని ఇక్కడి నుంచి మారిస్తే గర్భిణీ స్త్రీలు పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయనకు చెప్పగా స్పందించిన ఆయన మీరు ఇచ్చిన వినతి పత్రం జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తారని వారు తెలిపారు వారిని కలిసిన వారిలో ఐఎఫ్టియు స్థానిక నాయకుడు వై శీను. వెంకటేశ్వర్లు. షేక్షావలి. శివానిమల్లమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ ప్రభంజనం లో పార్లపల్లి గ్రామం,జన ప్రభంజనం తో అడుగ డుగునా బుట్టా రేణుక కు జన నీరాజనం,






- మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి,గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..
- రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ కంటే నెరవేర్చలేని ఎక్కువ హామీలు ఇచ్చి,
- మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మి మోసపోవద్దు..
- భగవంతుని చిరుజల్లుల ఆశీర్వాదం తో విజయం మనదేనన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ..

**న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు గ్రామీణ, ఏప్రిల్ 10,**ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా ప్రతూల్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్, వైసిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి, భీమిరెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు కడిమెట్ల మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఆర్.సత్యనారాయణ రెడ్డి, ఎంపిటిసి కె. వీరెష్, బి కె. క్రిష్ణ లతో కలిసి నిర్వహించిన రోడ్ షో పార్లపల్లి గ్రామంలో బుట్టా రేణుక కు అడుగ డుగునా జన ప్రభంజనం తో జన నీరాజనం మధ్య సాగింది. ఈ సంధర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

మాట్లాడుతూ భగవంతుని చిరుజల్లుల ఆశీర్వాదం తో, పార్లపల్లి గ్రామం ప్రజల జన ప్రభంజనం తో ఇంతటి ఘన స్వాగతం

పలకడం తో వందకు, వంద శాతం సీఎంగా జగన్మోహన్ రెడ్డి,ఎమ్మిగనూరు నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక అయిన నేను ఘన విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. తారతమ్య భేదాలు లేకుండా ప్రతి పేద ప్రజల ఇంటి గడప గడపకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.మరి అటువంటి సీఎం గా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని మరొక సారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. గతం లో బాబు వస్తే జాబు వస్తుందని మాయ మాటలు చెప్పిన చంద్రబాబు ఒక్క జాబైన ఇచ్చారా అని సూటిగా ప్రశ్నించారు.మరి గ్రామ సచివాలయ వ్యవస్థ తెచ్చి, ఒక లక్ష ముప్పై అయిదువేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి,గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య పాలన సాగిస్తున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. కేవలం ముప్పై అయిదువేల ఉద్యోగాలు ఇచ్చిన చంద్రబాబు ఎక్కువ,ఒక లక్ష ముప్పై అయిదువేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన సిఎం జగన్మోహన్ రెడ్డి ఎక్కువా అని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, మన జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబు రక రకాలుగా మాయమాటలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారు.మరి ఈ రోజు ఎన్నికలు రాగానే రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ కు మించి సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారు,అవి అమలు చేయలేరని కూడా చంద్రబాబు కు తెలుసు అయిన ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. అందుకే మన గ్రామాలు బాగు పడాలంటే, మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్ళీ ఒకసారి వైఎస్ఆర్ సీపీ పార్టీ ని ఆశీర్వదించి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపు ఇచ్చారు. అలాగే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుక అయిన నన్ను,కర్నూలు వైసిపి ఎంపీ అభ్యర్థిగా బి వై రామయ్య ను తమ అమూల్యమైన రెండు ఓట్లను వైఎస్ఆర్ సీపీ పార్టీ ఫ్యాన్ గుర్తు పై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.





## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక గెలుపు కోసం బిలాల్ మజీద్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించిన..

- మైనార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో





**న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే,10,**ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక బిలాల్ మజీద్ నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక విజయం కొరకు వైఎస్సార్సీపీ నాయకులు మైనార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మిగనూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ను, కర్నూలు వైసిపి ఎంపీ అభ్యర్థిగా బి వై రామయ్య ను తమ అమూల్యమైన రెండు ఓట్లను వైఎస్ఆర్ సీపీ పార్టీ ఫ్యాన్ గుర్తు పై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్ , జామియా మజీద్ ప్రెసిడెంట్ ఖాసీం బేగ్ , 15వార్డు కౌన్సిలర్ ఇసాక్ 16 వార్డ్ కౌన్సిలర్ వహీద్, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అబ్రర్ జామియా మసీద్ డైరెక్టర్ రసూల్. టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సయ్యద్ చాంద్ రజాక్ . శిబిలా హుస్సేన్ కొండ పూరి రహమతుల్లా హాజీ వహాబ్, 12 వార్డు ఇన్ చార్జ్ షాబుద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి చాంద్ యూసఫ్, గౌస్. షాష . మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అల్తాఫ్ బుట్ట యూత్ నాయకులు . ఫయాజ్. ఉబేద్, లాకత్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర ఎన్నికల ప్రచారంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గవ్వల నారాయణ

మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి.





**న్యూస్ ఇండియా,ఎమ్మిగనూరు టౌన్, మే 13,**ఎమ్మిగనూరు నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన గవ్వల నారాయణ ఎన్నికల ప్రచారంలో ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ నందు కరపత్రాలను పంచుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థిగా గవ్వల నారాయణ అయిన నన్ను నాకు కేటాయించిన ఎన్నికల గుర్తు గ్యాస్ సిలిండర్ పై తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ సమానత్వం కోసం కృషి చేస్తానను,శాంతి భద్రతలను, జాతీయ సమైక్యతను పెంపొందిస్తాననీ,ఉపాధి కల్పనకు తోడ్పడుతూ వలసలను అరికడతాను. 'రైతులకు గిట్టుబాటు ధరను కల్పించుటకు కృషి చేస్తానని, పర్యావరణ పరిరక్షణకై పాటు పడతాననీ, రైతులకు సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులకై కృషి చేస్తాననీ,చెరువుల మరమ్మత్తులను చేపట్టి త్రాగు నీటిని అందిస్తాను. ప్రతి గ్రామానికి రోడ్లను నిర్మాణం చేపట్టి బస్సు సౌకర్యాలను కల్పిస్తాననీ, నిరు ద్యోగులకు ప్రతి సంవత్సరం ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలకై పాటుపడతాననీ ప్రజలకు వివరిస్తూ,ఎమ్మిగనూరు నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థిగా గవ్వల నారాయణ అయిన నన్ను నాకు కేటాయించిన ఎన్నికల గుర్తు గ్యాస్ సిలిండర్ పై తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు